**పూర్తయిన** చిత్రానికి ఫినిషింగ్ టచెస్ ఇచ్చి, కుంచెని క్రింద పెట్టిన మాలతి తల ఎత్తి చిత్రాన్ని పరికించి చూసింది. అదొక పల్లె దృశ్యం.

సజీవంగా ఉన్నట్లున్న ముగ్గురు స్త్రీలు. పదహారేళ్ళ అమ్మాయి నిద్రకళ్ళతోనే బావిలోంచి నీరు తోడుతోంది. వయసు ముదిరిన స్త్రీ చింపిరిజుట్టుతో, విసుగు ముఖంతో 'వయసు మళ్ళినా చాకిరీ తప్ప లేదు' అన్న కోపంతో కాబోలు బొగ్గులు పూరించి పొయ్యి వూదుతూంది. మరొక స్త్రీ మధ్య వయస్కురాలు, పిల్లల తల్లి. పిల్లాడికి పాలిచ్చే నెపంతో పని తప్పించుకుని పిల్లాడిని ఒళ్ళో వేసుకుని పాలిస్తూనే బద్ధకంగా ఆవలిస్తూంది. గుడిసెలోంచి ఇవతలికి వస్తూ ఒక మధ్య వయసు మనిషి లుంగీ మోకాళ్ళ దాకా మడిచి ఉంది. చేతిలో చెంబు. గుడిసెకి ఒక పక్కగా నాలుగు కోళ్ళు...కోళ్ళని తరుముతూ ఇద్దరు పిల్లలు.

గుడిసె వెనకాల బాక్‌గ్రౌండ్‌లో పచ్చని పొలాలు, వాటి వెనుకగా దూరంగా అప్పుడే ఉదయిస్తున్న సూర్యుడు ...

సఫలతతో బాటు లభించేది ఆనందం కాదు—ఆవేదననీ! అదే మరి ఆర్టిస్టులని మామూలు మనుషుల నించి వేరు చేసేది'' అంటుంది వసంత నవ్వేస్తూ.

అసలు తనకీ వసంతలా హాయిగా నవ్వి, నవ్విస్తూ, తింటూ, తిరుగుతూ ఉండాలనే ఉంటుంది కానీ అలా ఉండాలన్నా ఉండలేదు. వసంతతో అంటే, "అదే ఆర్టిస్టుకీ, మామూలు మనిషికీ తేడా'' అంటుంది. నోరు మాట్లాడుతూంటే, నొసలు వెక్కిరిస్తున్నట్లు అనిపిస్తుంది అలాంటప్పుడు వసంత ముఖం చూస్తుంటే. 'నిజంగా అదేనా తేడా! ఏమో ... కానీ, తనకి సంతోషంగా, తృప్తితో బ్రతకాలని ఉంది. దానికోసం తను ఆర్టు వేయటం మానేసి మామూలు మనిషి అయిపోయి అయినాసరే, అలా మిగిలిపోయినా సరే! అయ్యో ... తానెంత పిచ్చిది! తను ... అసలు ఆర్టిస్టు... ఎలా, ఎందుకు అయిందో మరిచిపోతోం దీమధ్య!

అప్పుడెప్పుడో ఒకసారి తనకి ఇప్పటిలా ఏదో అసంతృప్తి, ఆవేదనా ... తనలో తను నిలుపుకుని, నిగ్రహించుకుని వడలేనంతగా పెరిగిపోయాక, ఆయనతో..."నా కేమిటో బాగాలేదండీ...'' అంది.

"నాతో క్లబ్బులకీ, కల్చరల్ ప్రోగ్రాములకీ వస్తే—అసలు నీకు ఏ రోజో, ఏ తారీఖో కూడా తెలీదు...''

"నా కలా ఉంటే ఏదోగా ఉంటుందండీ, బాగుండదు.''

"అదేమిటి, మాలతీ. అలా లేని వాళ్ళే, బాగుండటం లేదు అని డాక్టర్ దగ్గర కెళితే, డాక్టర్ 'కాస్త బయట ప్రపంచం లోకి తొంగి చూడండి. బాగుంటుంది' అంటూ చెబుతాడు మరి. బయట ప్రపంచంలోకి తొంగి చూడటం అంటే ఏమిటి? ఈయనకి అర్థం కాలేదేమో! లేక ఈయన అనుకుంటున్నదే సరియైనదేమో.' అనుకుంటూ తను, "ఏమో మరి'' అంది.

"పోనీ మరి, నీ ఇష్టం'' అన్నా రాయన.

"నా ఇష్టం ఏమిటో నాకు తెలీటం లేదండీ'' ఆగ ఆగలేక వెక్కి వెక్కి ఏడిస్తే ఆయనకి కంగారు పుట్టి, తనని డాక్టర్ దగ్గిరికి తీసుకెళ్ళారు.

మానసిక వ్యాధుల డాక్టర్ దగ్గిరికి...ఆయనతో తను మాట్లాడింది. ఆయన ద్వారా తనకి తెలీని విషయాలు తనని గురించే తెలుసుకుంది తను. మనిషిలో క్రియేటివిటీకి సంబంధించిన 'ఆర్ట్'

# బొమ్మ చెప్పిన కథ

**ఆచంట ఉమాదేవి**

సజీవంగా, నిజంగా అక్కడ వెల్తురు, వేడి, గాలి, జీవమూ ఉన్నట్లే ... ఉన్న ఆ దృశ్యాన్ని, తను చిత్రించిన ఆ చిత్రాన్ని చూసి మాలతి ఒక నిట్టూర్పు వదలింది. ఆ నిట్టూర్పు తృప్తికీ, ఆనందానికీ చిహ్నం కాదు. ఏదో తెలీని అసంతృప్తీ, ఆవేదనా .. మాలతికి చిత్రం పూర్తయినందుకు, అదీ అందంగా కుదిరినందుకు హృదయం తేలికై పోయి కంగటానికి బదులు గుండె బరువెక్కి, బాధ మొదలయింది. తనకి అలా అవుతున్నందుకు మళ్ళీ వేరే బాధ... బరువు... తన కిలా ఎందుకవుతుంది? చిత్రం సజీవంగా, అందంగా, చాలా బాగా కుదిరింది. కళాత్మకంగా, వూహించిన కన్నా అందంగా ఉన్నందుకు తృప్తీ, ఆనందమూ బదులు తనకి ఏమిటి ఈ, ఆవేదన! ఎప్పుడూ ఇంతే ... తనకి ఇందులో ఆనందం ఎప్పటికీ లభించదా ...! ఈ విషయం తను స్నేహితురాలు వసంతతో ఎన్నోసార్లు అంది. అడిగింది. కానీ, వసంత తనని సీరియస్‌గా తీసుకోదు. ప్రోత్సాహమో, వెటకారమో తెలీని గొంతుతో "ఆ ఆవేదనే నీలో ఇంకా బావుంది, కళాత్మక హృదయాన్ని పెంపొందించి నిన్ను సిద్ధహస్తురాలిగా, పరిపూర్ణురాలిగా చేసేది. నీకు తెలుసా— ఆర్టిస్టులకి

బలవంతంగా నవ్వుతూ, ఆయనని భయపెట్టడం ఇష్టంలేక, తేలిక విషయం చెప్తున్నట్లు. ఆయనా దాన్ని తేలికగానే తీసుకున్నారు.

"బాగుండటం లేదా ... అంటే ... మళ్ళీ ఏమైనా ...'' నవ్వారు.

"ఇంకా నయం! పిల్లలంతా పెద్దవాళ్ళయి, పెళ్ళీడు కొస్తూంటే ...! మన పెద్దమ్మాయికి పెళ్ళి చేస్తే అమ్మమ్మ నయ్యే వయస్సు నాది.''

"ఏమోలే! చూడటానికిమాత్రం పాతికేళ్ళ వయసుగా కనబడతావు!''

ఆయ నిచ్చిన కాంప్లిమెంటుకి తనకి సంతోషం కలుగలేదు. తన బాధ ఆయన కెలా అర్థమయ్యేలా చెప్పాలో అంతకన్నా తోచలేదు.

"అవునండీ, పాతికేళ్ళ పిల్లలా ... ఏదైనా చేయాలని ఉంది'' అంది తను.

ఆయన వెంటనే తనకి దగ్గరగా వచ్చేశారు. భుజం మీద చేయి వేసి "నేను కోరేదీ అదే, మాలతీ! హాయిగా నాతో క్లబ్బులకీ, పార్టీలకీ రారాదూ ... ఇప్పుడైనా మించిపోలేదు. బెటర్ లేట్ దేన్ నెవర్' అన్నారు ఆశగా తన కళ్ళల్లోకి చూస్తూ. తన కళ్ళల్లో కుతూహలం కనబడకపోవటంతో, మళ్ళీ అన్నారు:

ఒకటి ఉంటుందనీ, రొటీన్ అంటే ప్రతి మనిషికి బోరనీ, అందుకే మనిషికి రిక్రియేషన్ చాలా అవసరమనీ! క్రియేటివ్ ఆర్ట్‌ని సంతృప్తి పరచుకోవటానికి మనుషులు రకరకాల పద్ధతులు అవలంబిస్తారు.

సాధారణంగా ఆడవాళ్ళు రోజుకోలా ముస్తాబు కావటం, ఫాషన్లు త్వర త్వరగా మార్చటం—అంటే పై నెక్కుని లో నెక్కు, పొడుగు చేతులని పొట్టి చేతులు, మామిడి పిందెల నెక్లెసుని జాజి మొగ్గల గొలుసుగా—అనా! అంతేకాకుండా ఇంట్లో ఉన్న వస్తువులని ఈ గదిలోంచి ఆ గదిలోకీ, ఈ మూల నుంచి ఆ మూలకీ అలా... మార్చటం వగైరా. క్రియేటివ్ ఆర్ట్‌ని సంతృప్తి పరచుకుని, 'బోర్‌డం నించి దూరం కావటానికే మీరుకూడా...' అని డాక్టర్ అంటూండగానే ఆయన తనని అనేవి ఉత్సాహపరచవని తెలిసి అన్నారు—"మా ఆవిడకి ఆ రకం కుతూహలం లేకపోబట్టే, అని.

డాక్టర్ భుజాలు కుదుపుకుంటూ, తనని సమర్థించుకుంటూ, "నేననేది ఎవరిని వారు, ఎవరి ఇంటరెస్టు లని వారు కనుక్కోవాలని! కొందరికి కొత్త రకాల వంటలు నేర్చుకోవటంలో, కొందరికి పాటలు పాడు



కోవటంలో, వినడంలో కాలం తెలీకుండా గడిచి పోతుంది. అలాగే చిత్రలేఖనమూ, కవితలు, కథలు వ్రాయటంకూడా తోచక మొదలు పెట్టిన వారే రాను రాను..." డాక్టర్ మాటలు పూర్తి కాకుండానే ఈయన 'చిత్రలేఖనం అంటే గుర్తొచ్చింది, డాక్టర్! మా ఆవిడ చిన్నప్పుడు వాళ్ళింట్లో తిరిగే పిల్లిని, అది చంపిన ఎలకనీ అద్భుతంగా గీసిందిట' అన్నారు. తనకి ఆయనని 'కరెక్ట్' చేయాలనిపించి వెంటనే అంది.

"పిల్లి చంపిన ఎలకని కాదు. ఎలుకని చంప టానికి దాని మీదకి దూకుతున్న పిల్లిని. పరుగెడు తున్న ఎలుక తరుముతున్న పిల్లి. నిజంగా ఆ రెండూ బతికున్నట్లుగా కుదిరాయి." తనని తను మెచ్చు కుంటూ మాట్లాడటం జీవితంలో అదే మొదటిసారి.

"ఇంకేం మరీ. మళ్ళీ మొదలు పెట్టకూడదూ?" అన్నారాయన.

ఆ తరవాతే తను పెన్సిలు పట్టుకుని గీతలు గీసింది. అనతి కాలంలోనే తనకి తమ సర్కిల్‌లో వి.సెన్ రావు అన్న పేరు తగ్గి ఆర్టిస్టు మాలతి అన్న పేరు ఎక్కువ వినపడ సాగింది. కాని తన బాధ, అసంతృప్తి తనని వదిలి పోలేదు—పైగా ఎక్కువే అయ్యాయి.

• • •

"హలో, మాలతీ. ఏం చేస్తున్నావ్? అను కుంటూనే వచ్చానులే—కుంచె చేతో పట్టుకుని ఉంటావని." వసంత వచ్చి భుజం మీద చేయి వేసి పలకరించటంతో ఆలోచనలు మాని ప్రస్తుతానికి వచ్చింది మాలతి. వసంత రాక సంతోషం కలిగించి నందుకు ఆశ్చర్యపోయింది. ఆశ్చర్యపోతూనే సంతోషంగా ఆమె చేయి మీద చేయి వేసి "హాయ్...వసంతా" అంది.

"ఈ సమయంలో వచ్చి నిన్ను డిస్టర్బ్ చేసినందుకు నీకు చిరాకుకి బదులు ఇంత సంతోషం కలగటం నాకు ఆశ్చర్యంగా ఉంది, మాలతీ. ఏమిటి కారణం" అంది, అక్కడే ఉన్న ఒక ఎత్తు పీట మీద కూర్చుంటూ.

"ఏమో, వసంతా. నాకు చాలా సంతోషంగా ఉంది. నువ్వు రాకపోతే ఏం చేసేదాన్నో. ఆయన కూడా వూళ్ళో లేరు. ఉన్నా ఏం లాభం లే! ఏ క్లబ్బు కో, సినిమాకో వెళ్ళి ఉండేవారు. నేను ఇలా ఒంటరిగా మిగలక తప్పటం లేదు. ఏమీ తోచక, ఏదో అనిపించినప్పుడో సగం వేసి వదిలేసిన ఈ చిత్రాన్ని పూర్తి చేద్దామని కూర్చున్నాను... పూర్తయింది. కానీ..."

"కానీ. . ."

"నాకే ఏదో అసంతృప్తి."

"అసంతృప్తా ... ఇంత బాగా వేశాక కూడానా! రంగుల మాచింగూ, ముఖాలలో ఎక్స్‌ప్రెషనూ చాలా బాగా కుదిరాయి, మాలతీ! బొమ్మ బాగుంది. అందులో మనుషులే కాదు, ఆ కోళ్ళు, ఆ ఎద్దు అన్నీ కూడా నా వైపు చూస్తున్నట్లు, జీవకళ ఉట్టి పడుతూ ఉన్నాయి. ఆ పాలు తాగే పిల్లాడి కళ్ళలో ఆకలీ, తల్లి ముఖంలో మమతా..."

"అవునా... వసంతా... ఆ జీవకళే... అదే నాలో ఏదో ఆవేదనని రేపుతుంది. బొమ్మ ఎంత బాగా కుదిరితే అంత బాధగా ఉంటుంది..."

"బాధా లేదు ఏమీ లేదు. వచ్చే నెలలో ఈ వూళ్ళో అంతర్రాష్ట్రీయ ఆర్ట్ ఎగ్జిబిషన్ జరుగు తుంది. నీకు తెలుసనుకుంటాను. అయినా చెప్పిపోదా మని వచ్చాను. నీకు ఎగ్జిబిషనులో తప్పక ప్రైజు వస్తుంది. అప్పుడు చూడు నీకెంత సంతోషంగా, తృప్తిగా ఉంటుందో..."

"ఏమో, వసంతా, నాకు సంతోషంగా ఉంటుం దనుకోను."

"ముందే ఎలా చెప్పగలవు? పైగా, నువ్వు వేసే చిత్రాలు కూడా ఈ సిటీ మనుషులు ఎప్పుడూ చూడని పల్లె చిత్రాలు. ఒక్కొక్క పెయింటింగు ఎంత ఖరీదు చేస్తుందో తెలుసా? కావాలంటే, నాకు ఒక రెండు పెయింటింగులివ్వు. అమ్మి చూపిస్తాను— హాట్ కేకుల్లా అమ్మి పారేస్తాను."

"ఏమిటి పారేస్తావు?"

"డబ్బు... నీమాట."

ఇద్దరూ నవ్వుకున్నారు. మాలతికి అంతలోనే ఏదో విషయం గుర్తొచ్చి అంది.

"అవును, అమ్ముడు పోతాయి! మనిషి మనస్త




N.R.నంది

వెలువడింది!

ఎన్.ఆర్.నంది

కాంచనగంగ

రూ.16-00.M.O చేసిన పోస్టుఖర్చులు V.P.P పెడతారు.

పబ్లిషర్స్:—

పద్మజ పబ్లికేషన్స్.

ఏలూరురోడ్::విజయవాడ-2




అందరూ ఎరిగిన గుర్తించిన శక్తినిచ్చే, ఫలితానిచ్చే ఒకాసా

ఉరుకులూ, పరుగులెత్తే నేటి దైనందిన జీవితంలో, మీరు పోగొట్టుకునే శక్తిని... ఒకాసావల్ల తిరిగి పొందగలుగుతారు మీరు.

ఒకాసా ప్రతి బిళ్ళలోనూ, శక్తివంతమైన 6 రసాయనిక పదార్థాలూ, 6 ఖనిజాలూ, 10 విటమిన్లూ, అపరూపమైన మూలికల సారమూ ఉంది. శక్తినిచ్చే మరే యితర టానిక్ అయినా దీనికి సాటిరాదిక. ఔషధయుక్తంగా ప్రభావితమైన, ప్రపంచ ప్రసిద్ధమైన ఒకాసా, మిమ్మల్ని శక్తితో, ఉత్సాహంతో నింపుతుంది, ప్రతిరోజూ, అదీ ప్రత్యేకమైన తీరులో, ప్రతిరోజూ.

20 రోజులకు పనికొచ్చే విలైన కొత్త ప్యాక్‌లో

పేరెన్నికగన్న మందుల దుకాణాలన్నిటిలోనూ దొరుకుతుంది.

ఒకాసా

ఒకాసాని గూర్చిన ఉచితపు పుస్తకం కోసం వ్రాయండి.

OKASA CO. PVT. LTD. Post Box No. 396, Bombay-400 001.

073

త్త్వం చాలా విచిత్రం. మొన్న సెలవులకి మా కోన సీమకి వెళ్ళాం కదా. అక్కడ నా ఫ్రెండు ఇంట్లో గోడల మీద వేలాడుతున్న దృశ్యాలు చూసి నవ్వుకున్నాను. తను ఎప్పుడూ మా వూరు దాటి వెళ్ళలేదు. అక్కడే పెరిగింది, అత్తారి వూరూ అదే. వాళ్ళకి బొంబే, కలకత్తా, ఢిల్లీ లాంటి సిటీ అంటే స్వర్గం అన్న ఉద్దేశం. ఇక్కడ పొల్యూషనూ, రద్దీ, ఏక్సిడెంట్లూ వీటిని గురించి తెలీదు. వాళ్ళ డ్రాయింగ్ రూమ్‌లో గోడలకి మాగజీన్ల లోంచి కత్తిరించిన బొమ్మలు, పెద్ద పెద్ద బిల్డింగులు, హోటళ్ళు, సినిమా హాళ్ళు, పోష్ హోటళ్ళ బాత్ రూములు, బాత్ టబ్, షవరు టైల్సు ఉన్న విశాలమైన బాత్‌రూమ్‌లు, డబుల్ కాట్, లాంప్‌షేడ్ మంచి కర్టెన్లు ఉన్న బెడ్‌రూములు, బిజీ షాపింగ్ సెంటర్లు.... వీటి బొమ్మలు వ్రేలాడ దీశారు. సరిగ్గా దీనికి వ్యతిరేకంగా మన సిటీ మనుషులు పల్లెసీమ దృశ్యాలని ఇష్టపడతారు. అసలు సిటీ దాటి వెళ్ళని మన ఇండియన్ల కొందరికి ఆవు, కోడి, మేక లాంటి జంతువు లెలా ఉంటాయో కూడా తెలీదంటే నమ్ముతావా? పెయింటింగులే తప్ప

"కోడికి పిల్లలు పుట్టవు, పక్షి కదా —గుడ్లు పెడ్తుంది."

"ఈ కోడి గుడ్లు పెట్టిందా, అమ్మా.. ఏవీ కోడిగుడ్లు?"

"కోడిని చూడలేదు గానీ, పాపా.. కోడిగుడ్లు రోజూ చూస్తావుగా!"

"ఎక్కడా?"

"బ్రేక్‌ఫాస్ట్ టేబులు మీద..."

"చ...చ... చెప్పు, మమ్మీ, వేళాకోళం కాదు. కోడిగుడ్డు చూపించు."

"వేళాకోళం కాదే, పాపా! నిజం! నువ్వు రోజూ తినే ఎగ్గ..."

"వూ ఎగ్గ..."


"అదే కోడిగుడ్డు"


"ఏమిటీ... మనం తినే ఎగ్సు— బేకరీలో వండరూ?" అంది మా అమ్మాయి, నమ్మలేనట్లు. దానితో ఆ రోజు మాట్లాడాకే నాకు దానికి చాలా విషయాలు తెలీవని తెల్సింది. పాలు కూడా ప్లాస్టిక్ బాగ్స్‌లోనే చూసింది. అది మెషిన్లు పాలు తయారు చేస్తాయనీ, మెషిన్ దగ్గర రంధ్రంలో 'కాయిన్'

సైజు కరెక్ట్‌గా ఎలా వూహించ గలరు? ఆవు దాని కళ్ళకి ప్రీహిస్టారిక్' జంతువులా కనబడి ఉంటుంది."

"నిజమే, వసంతా. మన పిల్లల ప్రాథమిక విద్యా విధానం అధ్వాన్నంగా ఉంది. ఎంత సేపు పుస్తకాల నీట్‌నెస్సు, స్పెల్లింగులు కరెక్ట్‌గా ఉన్నాయో లేదో. ఇవే చూస్తారు నువ్వు చెప్పినట్లుగా! 'బోగన్‌విలా. క్రిశాన్‌థిమమ్, రోడోడెన్‌డ్రాన్' అంటూ స్పెల్లింగులు కంటతా పట్టలేక అవస్థపడే పిల్లల్ని చూస్తుంటే నాకు వాళ్ళ మీద కంటే మొత్తం విద్యావిధానం మీదే జాలి కలుగుతుంది. వాళ్ళు చదివే విషయాలకి పరిసరాలతో సంబంధం ఉంటుందన్న జ్ఞానంకూడా వాళ్ళకి లేదు. అటువంటి అజ్ఞానపు చదువు వల్ల ఏమిటి లాభం? ఆ అజ్ఞానపు విజ్ఞానం టెక్నాలజీ పెరిగిన కొద్దీ మనిషి ప్రకృతికీ, మానవత్వానికీ దూరంగా అయిపోతున్నా డనినిరూపించటానికి పెద్ద పెద్ద యూనివర్సిటీలను చూడనక్కర్లేదు. ఎ బీ సి డీ లు నేర్పే స్కూళ్ళని చూసి చెప్పొచ్చు."

అవాకబుర్లు చెప్పుకుంటూ కాఫీ తాగారు స్నేహితురాళ్ళిద్దరూ. వసంత అడుగగా ఆమెతో సినిమాకి




నిజం జంతువుని చూడని వారికి వాటి సైజు కూడా తెలీదు. పోనీ జూలో ఉంటాయా అంటే, ఊహుఁ... అవి చాలా కామన్ జంతువులు కదా అని పెట్టరు.

మా ఆఖరి అమ్మాయి మా వూరు వచ్చినప్పుడు పక్కింట్లో కోళ్ళని చూసి "అమ్మా ఇదేం పక్షి... నడుస్తుందేం? ఆకాశంలో ఎగరకుండా ఎంత అందంగా ఉందో! దీనిని ఇలా వాకిట్లో, పెరట్లో ఎందుకు తిరగనిస్తున్నారు?" అంది ఆశ్చర్యాన్ని, విచారాన్ని ప్రకటిస్తూ.

నేను నవ్వి, 'నీకు కోడే ఇంత బాగుంటే, కోడి పిల్లల్ని చూస్తే ఇంకెంత ముచ్చట పడతావోనే, పాపా... నాకు కోడి పిల్లల్ని చూడటం భలే ఇష్టం అన్నాను.

"మరి కోడిపిల్లలు లేవా ఈ వూళ్ళో? ఈ కోడికి పిల్లలు పుట్టాయా లేదా?" అంది. మా సంభాషణ విను.

వేస్తే గంపులోంచి పాలు వస్తాయనీ, లేక ప్లాస్టిక్ బాగ్స్‌లో పన్లయి చేస్తారనీ అనుకుంటోంది. అంతవరకూ! జంతువులు పాలిస్తాయని తెలీదు..."

"అవును, మాలతీ, నువ్వు చెప్పినది వింటూంటే నాకూ మా చెల్లెలు గుర్తొస్తోంది. అదికే. జీ. లో ఉండగానే పుస్తకాలు తేవటం మొదలు పెట్టింది. రైటింగ్ చాలా బాగుండేది. స్పెల్లింగులు అన్నీ కరెక్టుగా, పుస్తకాలు నీటుగా ఉండేవి. ఒకసారి మా వూరు వెళ్ళాము. అప్పుడు కానీ దాని అసలు రంగు బయట పడలేదు. మా చెల్లాయికి ఆవు, గేదె. మేక...అంటూ పాలిచ్చే జంతువులు ఉండతాయే కానీ ఆవుని నిజంగా చూసి, నోరు వెళ్ళబెట్టింది. అది ఆవు అంటే మా ఇంట్లో ఉండే పామేరేనియన్ కుక్క సైజులో ఉంటుందనుకుందిట. అలాగే గుమ్మడికాయ అంటే టెన్నిస్ బాలు సైజులో ఉంటుందనుకుందిట. అవును మరి, పుస్తకాలలో బొమ్మలు చూడటం తప్ప, నిజమైనవి చూడకపోతే

వెళ్ళింది మాలతి కాలక్షేపం కోసం, తన అసంతృప్తిని మరిచిపోవటం కోసం.

మరొక రోజు ఉదయాన్నే కళ్ళు తెరవగానే కిటికీలోంచి కనబడ్డ దృశ్యాన్ని నమ్మలేనట్టు చూసింది మాలతి. ఆ సిటీ ఎట్మాస్ఫియర్‌లో ఆ దృశ్యం అసహజంగా, గోడ మీద వేలాడదీసిన పల్లె దృశ్యంలా అనిపించింది. అది భ్రమ కాదనీ, నిజంగా అక్కడ ఆ వాతావరణం వెలిసిందనీ తెలిసి కుతూహలంగా పరిశీలించింది. ఆ దృశ్యం ఏమిటంటే, మాలతీ వాళ్ళ ఫ్లాటుల వెనకగా ఉన్న 'రావ్‌సింగ్ ఎస్టేట్సు' లో ఉన్న మిల్లుల భవనాలకీ, గారేజీలకీ, యంత్రాగారాలకీ, అక్కడ నిలబడే కార్లు, ట్రక్కులు, క్రేన్‌లకి విభిన్నంగా నింత గాలిపేలా వాలుగు తాటాకు గుడిసెలు, చింకి గుడ్డల నల్లని శరీరాల్లో నీళ్ళు మోసి తెచ్చుకుంటూ, బండరాయి మీద బట్టలు బాదుకుంటూ, మట్టిపాముకుని నీళ్ళు పోసుకుంటూ మనుషులు—ఆడా, మగా గుడిసెల్లోపలినించి

వంట ప్రయత్నం జరుగుతున్నట్లు చిహ్నంగా పొగ వస్తోంది తాటాకు సందుల లోంచి.

ఎప్పుడు వచ్చారో, ఎప్పుడు గుడిసెలు వేసుకున్నారో, దేని కోసం ఇక్కడ వెలిశారో! విన్న పొద్దున్న చూస్తే ఏమీ లేదు. అప్పుడే ఒక్క రోజు ఇళ్లు కట్టుకోవటం సర్దుకుని సెటిల్ అయిపోవటం హౌస్ వార్మింగ్ అన్నీ అయిపోయాయి. ఎంత తేలిక బతుకులు వాళ్ళవి! ఇంత సింపుల్‌గా, తేలికగా బతికే మనిషి ఒంట్లోంచి ఎంతెంత శక్తి ఉద్భవిస్తుందో. పాపం—'అనుకుంది మాలతి.

వ్యాపారం అభివృద్ధి అయి రావ్‌సింగ్ కొత్త ఇండస్ట్రీ మొదలు పెట్టనున్నాడనీ, దాని కోసం కావలసిన కట్టడాలు కట్టడానికే ఈ కూలి జనం వచ్చారనీ తెలుసుకుంది మాలతి.

మాలతికి రోజూ నిద్ర లేవగానే, కిటికీ దగ్గర నిలబడి పొగ మంచు లోంచి ఆ గుడిసెలలో జరిగే రొటీన్ చూడటం రొటీన్ అయింది. శుభ్రతతో సంబంధం లేని కాలకృత్యాలు. స్నానం చేసేది శుభ్రత కోసం, వారు స్నానం చేస్తారు, వర్షపు నీరుతో సబ్బు బదులు మట్టి పులుముకుని. మట్టి, బురద కలిసిన నీటితోనే బట్ట ఉతికి ఆరేసుకుంటారు. గంజిలో ఉప్పు వేసుకుని ఉల్లిపాయ నంజుకుంటూ అంతా కలిసి ఒకే పెద్ద సత్తు గిన్నెలోంచి తాగుతారు వంతుల వారీగా. సంకటేవి సత్తు కారియర్లలో నింపుకుని, చేతిలో పార, గునపం, చంకలో సద్దిమూట వంటి పిల్లని తీసుకుని బయలు దేరుతారు పనికి.

అంతవరకూ అక్కడే నిలబడి చూస్తుంది మాలతి. వంట మనిషి అందించిన వేడి వేడి కాఫీ తాగుతూ వారిని గురించే ఆలోచిస్తుంది. 'ఉన్నవి నాలుగైదు గుడిసెలే అయినా, యాభై లక్షలైనా మంది పుట్ట లోంచి చీమలు బయటి కొచ్చినట్లు ఇంతలి కొస్తారు తెల్లారగానే. పిన్నా, పెద్ద, వృద్ధ. రాత్రి ఎక్కడ ఎలా సర్దు మణిగి ఉంటారో! పగలు మాత్రం అరుపులు, తిట్లు, కొట్టుకోవడాలు, కసుర్లు, ఏడుపులు కూనిరాగాలు. అంతమంది లోనూ మాలతి నాకట్టకున్నది ఒకే ఒక స్త్రీ. పాతికేళ్ళ స్త్రీ నల్లగా నిగనిగ లాడే శరీరం, మిల మిల మెరిసే కళ్ళు మంచి ఒంపు సొంపులతో నెత్తిన మట్టి తట్టతో ఒయ్యారంగా నడిచి పోతూంటే అందులో ఏదో ప్రత్యేకత అందం కనబడేది. ఆ స్త్రీ పిల్లాడికి పాలిస్తున్నా, ఎవరూ లేరనుకుని గుడిసె వెనక నిలబడి స్నానం చేస్తున్నా, బండమీద బాది బట్ట ఉతుకుతున్నా, అన్ని వేళల్లో లోనూ ఆర్టిస్టు కళ్ళతో పరిశీలించిన మాలతికి ఆఖరికి ఆ అమ్మాయి చిత్రం కాన్వాసుమీద చిత్రిస్తే కానీ నిద్ర పట్టలేదు. ఆ అమ్మాయితో బాటు ఆ పరిసరాలు చంటి పిల్లాడు. అర్ధాకలితో చిత్రిస్తే కానీ నిద్ర పట్టలేదు. ఆ అమ్మాయితో భర్త, గుడిసె బయట ఎప్పుడు సందు చిక్కుతుందా అని పొంచి నక్కి వేచి ఉండే రెండు దొంగ కుక్కలు. పూర్తయిన చిత్రాన్ని చూసి నవ్వుకుంది, మాలతి—తనకి తెలీకుండానే ఆ స్త్రీ రంగు పచ్చని పసిమిలా, బుగ్గలు గులాబీలలా వేసినందుకు. తనని ఆకర్షించిన ఆ ఆడమనిషి తన సృష్టి—ఆ భగవంతుడికే పక్షపాతం ఉంది. అలాంటిది తను మానవ మాత్రురాలు! అయినా తను కరుణామూర్తి కాబట్టే ఆ కూలి మనిషికి మేలుజాతి రంగు నిచ్చి, తన ఔదార్యాన్ని ప్రకటించుకుంది.

తన సృష్టి తనకే అద్భుతంగా కనిపిస్తూంటే మైమరచి నిలబడిన మాలతిలో మళ్ళీ ఎప్పటిలా అసంతృప్తి, ఆవేదనా ఆక్రమించుతూంటే, అక్కడ ఉండ బుద్ధి కాక, వెనుతిరిగి దాబోయింది. అంతలోనే ఎదురొచ్చింది వసంత.

"ఏం మాలతీ, పూర్తి చేశావా లేదా పెయింటింగు? ఎగ్జిబిషన్ వచ్చే వారమే" అంటూ ఈజెల్ మీద నున్న కాన్వాసని కన్నార్పకుండా చూస్తూ, బుగ్గన చేయి ఆనించుకుని ఆశ్చర్యపోయింది.

"వాహ్! ఎవరమ్మా ఈ భువనైక సుందరి! శాపగ్రస్తురాలై భూలోకానికి తరమబడ్డ పూర్వశా? పాకల్లోనే ఉన్నా, గులాబి రేకుల్లాండి బుగ్గలు, కలువ మొగ్గల్లాంటి కళ్ళు... దబ్బపండు లాంటి శరీరచ్ఛాయా, అవునులే, మాలతీ, నీ సామ్మేం పోయిందీ సీసాల్లోంచి ఇష్టమైన రంగులన్నీ పట్లే పులిమావు—జెనరాసిటీకి నీ తరవాతే ఎవరైనా! ఏదిఏరే కానీ, మాలతీ, బొమ్మ చాలా బాగుంది, తెలుసా? ఎంత బాగుందో చెప్పలేను. ఆహా. చెప్పగలను. ఆ గుడిసెలో అమ్మాయిలో లేని జీవకళ, చైతన్యం నీ బొమ్మలో ఉన్నాయి" అంటూ కాన్వాసుని చేతుల్లోకి తీసుకుని బాగా పరికించి చూసి, టేబులు మీద ఉంచి పక్కనే ఉన్న సోఫాలో కూర్చుంది.

కాఫీ చేసి తెస్తానని మాలతి లోపలి కెళ్ళగా, అవీ ఇవీ ఆర్టు మాగజీన్లు తిరగేస్తూ, "అబ్బా, మాలతి ఈ గదిలో ఇన్ని రకాల రంగులు, వాసనలు ఎలా భరిస్తుందో! స్పిరిటు వాసనా, పెయింటు వాసనా, ఆయిలు వాసనా—తలనొప్పి వచ్చేస్తుంది" అనుకుంటూండగా వచ్చింది మాలతి. మాలతి చేతిలో ట్రేని అందుకుందామని గబుక్కున లేచి ముందుకి వస్తూండగా వసంత పమిట కొంగు, చేయి తగిలి టేబులు మీద ఉన్న రంగు డబ్బా పడి, వసంత అప్పుడే అక్కడ ఉంచిన పెయింటింగ్ మీదంతా పాకిపోయింది.

ఇద్దరూ ఒకేసారి 'అయ్యో' అన్నారు.


జరగాల్సిన నష్టం జరిగిపోయింది. చిత్రం నిండా నల్లని రంగు—వరదలు, బురదలు ఏకమైనట్టు. పాక, మనిషి, జంతువు అని భేదం లేకుండా అంతా నాశనమై పోయి నల్లగా మిగిలింది—అగ్ని ప్రమాదం తరవాత మిగిలిన నల్లని మొండి గోడ లాగ ఉంది ఆ పెయింటింగు.


మాలతి కన్నా వసంతే ఎక్కువ బాధ పడింది. మాలతికి అంత బాధలోనూ ఏదో నవ్వు, వేదాంతము పుట్టుకొచ్చాయి.

"ఎంత విచిత్రమో చూడు, వసంతా! కనీసం బొమ్మలోనైనా పచ్చగా, పింకుగా ఉండటానికి అర్హత లేనట్లు— ఇది కాకతాళీయమే అయినా నాకేదో దైవ నిర్ణయం అన్నట్లు..."

"ఇదంతా నా అజాగ్రత్త వల్లే, మాలతీ. నీ శ్రమ వ్యర్థం చేశాను."

"ఉహూఁ—నీ అజాగ్రత్త కాదు. అలాగే జరగాల్సి ఉంది. జరిగింది. అంతే. అవును, వసంతా. నల్లని బతుకులు వాళ్ళవి. నల్లగానే నసిసి పోవాలి. నువ్వు సారీ ఫీలవకు, వసంతా. నేను ఆ బొమ్మని మళ్ళీ



వేస్తావా.''

''నిజం.'' వసంత ముఖం వికసించింది.

''నిజం! ఈ సారి చాలా జాగ్రత్తగా ఉంటాను. సహజత్వానికి దగ్గరగా ఇంకా భాగా...'' మాలతి మనసులో ఉద్దేశం అర్థం కాని వసంత చాలా సంతోషించింది.

''థాంక్యూ, మాలతీ. అలా ఉండాలి ఆర్టిస్టిగా.'' వాన రాబోతున్న సూచనలు చూసి వసంత హడావిడిగా లేచి వెళ్ళిపోయింది.

ఆ రోజు మబ్బు, ఉరుములు, మెరుపులు అనుకోకుండా హటాత్తుగా మొదలయి, అర్ధ రాత్రి అయ్యేసరికి మహాప్రళయమా అన్నంత ఉధృతంగా మారింది.

ఆ తుఫాను మూడు రోజులదాకా సాగి, ప్రజలకి విసుగు కల్గించింది. సూర్యుణ్ణి చూడటానికి తహ తహ లాడిపోయారు. మొహం వాచిపోయారు. ఒక్కొక్క రోజు ఒక యుగంలా గడిపారు. కూరలు, పళ్ళు, పాలు తెచ్చుకోటానికి బయటి కెళ్ళలేక పోయారు. మిల్క్ పౌడరు పాలు, ఫ్రిజులో స్టోరు చేసుకున్న కూరలే గతి అయ్యాయి! అలాంటి అవస్థ సృష్టించేది సృష్టికర్త కాబట్టి, బ్రతికి పోయాడు. అదే మరొక మనిషివల్ల ప్రాప్తించే అవస్థ అయితే, విసుగెత్తిన మనిషి, తుఫాను సృష్టించిన మనిషిని 'షూట్' చేసి పారేసేవాడే! ఈ విషయం సృష్టికర్తకి బాగా తెలుసు కాబోలు... మనిషిని చాలా బాగా అర్థం చేసుకున్నాడు ఆయన... అందుకే...ఆయన మనిషినించి దాగి ఉన్నది....

మూడు రోజులకి బాగా తెరిపి నిచ్చింది. 'యుగంగా మారేది రోజులన్నీ కలిపే...అనంతమైన ఈ కాలంలో మూడు రోజు లేపాటి...ఇంతలోకే అంత విసుగా...'' అని మనిషిని, అతని అసహనాన్ని పరిహాసిస్తున్నట్లు నవ్వుతూ' ఆకాశాన ఉదయించాడు సూర్యుడు.

మనిషి తన అసహనానికి సిగ్గు పడేలా, వెచ్చగా, ప్రేమగా పలుకరించాడు—తన కిరణాలు ప్రసరించి వీపు ప్రేమగా చరిచాడు.

వెచ్చని కిరణాలు తాకగానే, మెలకువ వచ్చిన మాలతి ''హమ్మయ్య... ఎన్నాళ్ళకి... ఎండ వచ్చింది'' అనుకుంటూ కిటికీ కర్టెన్లు తొలగించింది.

అలవాటు లేని దృశ్యం కళ్ళబడి ఉలిక్కి పడింది కళ్ళు చిట్లించింది. అప్రయత్నంగా ఆమె పెదవులు ''అయ్యో'' అన్నాయి. ''అన్ని హంగలతో హాయిగా మేడలో నివసించే తను, మూడు రోజులూ బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా బ్రతికింది. చిన్న చిన్న అవస్థలకే విసుక్కుంటూ... కానీ... బయటి ప్రపంచంలో... పాత బిల్డింగు కూలి, తనతోపాటు చుట్టుపట్ల ఉన్న గుడిసెలని, అందులో కొందరినీ నేలమట్టం చేసింది. వాన హోరులో కూలిన చప్పుడే వినబడలేదు మేడలలో వారికి.

''అయ్యయ్యో... చ్...చ్...'' అంటూ పాకల దగ్గర దృశ్యాన్ని పరికించింది. ఏరులా పారుతున్న నీటిలోంచే నడుస్తూ, నెత్తిమీద, వీపులమీద సామాన్లనీ, పిల్లలనీ, వృద్ధులనీ, గాయం తగిలిన వారినీ మోసి, ఇండస్ట్రీ ఉన్న మేడ ముందు వరండాలోకి చేరుస్తున్నారు.

మాలతిలో ఆర్ద్రత క్రమంగా ఆర్టిస్టు హృదయాన్ని మేల్కొలిపింది. ''దైవోపహతులు'' అన్న చిత్రం ఆమె మనోనేత్రం ముందు మెదిలింది. పెయింటింగ్ రూమ్‌లోకి దారి తీశాయి కాళ్ళు. మదిలో మెదిలిన చిత్రం స్కెచ్ గీయటానికి కాగితము, పెన్సిలు తీసుకుంటూండగా, రంగు ఒలికి పాడయిన పాత చిత్రం కళ్ళబడింది. మాలతికి ఆ చిత్రం ''మరి నాసంగతో'' అని అడుగుతున్నట్లు. దీనంగా చూస్తున్నట్లు అనిపించింది. ఏదో నిశ్చయానికి వచ్చినట్లు చేతిలో కాగితాన్ని క్రింద పెట్టేసింది. ''అవును... ఆ పెయింటింగ్ మళ్ళీ వేసి, పూర్తిచేసి వసంత కిచ్చిగానీ, తానింకో చిత్రం గీయదు'' అనుకుంటూ పాత పెయింటింగ్‌ని చూస్తూ నిలబడింది. రంగు ఒలకడంవల్ల, తన బొమ్మలో స్త్రీ ముఖం సగం నల్లగా, సగం ఎర్రగా జీవకళపోయి, చావుకళ వచ్చి తన వైపు దీనంగా చూస్తున్నట్లు అనిపించింది. అంతేకాదు. ఏదో అంటున్నట్లు, అడుగుతున్నట్లు... మాలతి మరింత నిశితంగా చూడసాగింది. ఆమె మనసు అల్లకల్లో


ఇంటి సినిమా యంత్రం
(SILENT MOVIE)
ధర రూ. 150




ప్రొజెక్టర్ మరియు ఫిలిం ధరల జాబితాతో కూడిన సమగ్ర కేటలాగ్ పుస్తకాన్ని మీ చిరునామాకు రిజిస్టర్డ్ పోస్టుద్వారా పంపడానికై రూ. 4-50 కు మని ఆర్డర్ పంపండి. ఇంగ్లీషులో మాత్రమే వ్రాయాలని విజ్ఞప్తి.

ఉత్పత్తి దారులు:
FILM COMPANY
(Established 1967)
Post Box No. 269
3, Thillaichidambara Nadar Street,
SIVAKASI-626123 Tamilnadu.

సున్నిత, లావణ్యరూపానికి!
బెలాబ్ బ్రా ధరించండి




MFGRS: R. శంకర్‌దాస్ & కంపెని
37 చకాలా స్ట్రీట్, బొంబాయి 400 003 • ఫోన్: 327513
అన్ని ప్రముఖ స్టోరులలో లభ్యం




రంగా మారింది.

"పాడైపోయిన నా ముఖాన్ని మళ్ళీ గీసి మళ్ళీ రంగు పూయగలవు... కానీ...కానీ..." మాలతికి కాస్సేపటి తర్వాత అర్థం అయింది తన బాధకి కారణం ఆ బొమ్మ కాదనీ, తన మనసు, ఆలోచనాయేననీ...! మాలతి ఆలోచన ఆవేశంగా మారింది. ఏదో నిశ్చయించుకున్నట్లు గదిలోంచి బయటి కొచ్చి, మేడ దిగి, గుడిసెల వైపు నడిచింది.

పది రోజుల తర్వాత పెయింటింగ్ తీసుకోటాని కొచ్చిన వసంత ఎప్పటిలా కుతూహలంతో పెయింటింగ్‌ని చేతిలోకి తీసుకుంది. దృష్టి సారిస్తూనే గతుక్కుమంది.

"ఇదేమిటి, మాలతీ?"

"ఏమిటి, వసంతా?"

"ఇదేమిటి... ఇలా వేశావు... ఏమీ బాగా లేదు మాలతీ. ముందు పాడయిన పెయింటింగ్‌లో కలర్ కాంబినేషన్ కాకుండా, ఇలా నల్లగా, నీలంగా వేశావేం ... పైగా ఆ జీవకళ కూడా రాలేదు. చిత్రం కుదరలేదు మాలతీ... అయాం సారీ..."

"ఫరవాలేదులే, వసంతా. తీసుకెళ్ళు."

"ఇదా... ఇది పెడతావా ఎగ్జిబిషన్‌లో? నీకు మతి పోయిందా?"

"ఊహుఁ... మతి ఉండే అంటున్నాను. నీ ఇష్టం కావాలంటే తీసుకో, లేకపోతే వదిలేసి పో కానీ నన్ను ఇంక మళ్ళీ వేయమని బలవంతం చేయకు దయచేసి. ఇంతకన్నా బాగా నాకు చేతకాదింక."

"అదేమిటి మాలతీ... నువ్వసలు పెయింటింగ్ వేసే మాలతివేనా... ఇది నువ్వు వేసిన పెయింటింగేనా... అనిపిస్తోంది. నువ్వేదో మారి పోయావు. ఒక వేళ, నేను ఆ రోజు ఆ బొమ్మని రంభా, పూర్వశీ, అని నవ్వాననా రంగు మార్చే శావు? ఆ రంగులే బాగున్నాయి మాలతీ!"

"అబ్బా... నన్ను విసిగించకు వసంతా! బొమ్మకి ఏ రంగైతేనేం లెద్దూ..."

"ఏమిటీ...! నువ్వేనా మాట్లాడుతున్నదీ...! సడన్‌గా నీకు శ్రద్ధ అంతా నశించిపోయిందా ఏం? బొమ్మలో ఆకు ఆకునీ, రేక రేకనీ, లైను లైనునీ పట్టి పట్టి చూసి, రంగులు, సీద్ధు కలిపి, మార్చి ఎంత ఓపికగా, శ్రద్ధ తీసుకుని వేసేదానివీ! ఈ యువకుడి కండబలం తెలియాలంటే, ఈ లేత రంగు ఆ ముసలివాడి నీరసం తెలియాలంటే ఆ ముదురు రంగూ... అంటూ ప్రతి అణువునీ జీవకళతో నింపే నువ్వు..."

"అవును... అదంతా నన్ను నేను తెలుసుకోక ముందు."

"అంటే? ఇప్పుడు నీలో ఇంకా గొప్ప ఆర్టిస్టు పుట్టిందా..." వ్యంగ్యంగా అడిగింది వసంత.

"కాదు. నాలో ఆర్టిస్టుని నిద్రగొట్టి, మనిషిని మేల్కొలిపాను, వసంతా. నే నింక బొమ్మలు గియ్యను..." ఆమెలో బాధ లేదు— ఏదో ఆనందం, ఏదో దృఢ నిశ్చయం.

"ఎందుకని, మాలతీ? ఏం తెలుసుకున్నావు నువ్వు? ఏం జరిగిం దసలు?"

"ఏం జరిగిందో చెప్తాను. కానీ, వసంతా, నీకు గుర్తుందా? నాకు బొమ్మ ఎంత కళగా కుదిరితే అంత బాధ, ఆవేదనా కల్గేవి! నువ్వేమో అదే ఆర్టిస్టు హృదయం అనేదానివి! సిద్ధహస్తురాలివి కావటానికి ఈ ఆవేదనే తోడ్పడుతుంది అనేదానివి! ఆవేదన కాదు... అది తీరని అర్జ్! తృష్ణ అనే దానివి!"

"ఊఁ... అయితే..."

"నాలో ఆ తృష్ణ తీరిపోయింది, వసంతా..."

"ఎలా?"

"నా బొమ్మలు... జీవకళ చూసి, నేను బాధ పడేదానిని కదూ? ఎందుకో ఇప్పుడు తెలిసింది... అవి జీవం రాగానే నాతో మాట్లాడేవి. నన్ను ప్రశ్నించేవి— హేళన చేసేవి— సాధించేవి— సవాల్ చేసేవి! వాటి భాష సరిగ్గా అర్థం కాకే, నేను పడ్డ ఆ బాధంతా..."

వసంత నవ్వింది కానీ, మాలతిని అంత గంభీరంగా ఎప్పుడూ చూడని వసంతకి కుతూహలం కలిగింది.

"ఏమని మాట్లాడేవి, మాలతీ..."

"ఎన్నో ప్రశ్నలు... న్యాయం, ధర్మం...అంటూ. మొన్న రంగొలికిన బొమ్మ ఏమందో చెప్తాను, విను. 'రంగు ఒలికిన నన్ను చిత్తు కాగితాల బుట్టలో పడేస్తావు. లేదా చింపి పారేస్తావు! నా కంటే బాగా అందంగా, కళగా ఉండే ఇంకో బొమ్మని గీస్తావు... ఏదో అద్భుతమైన సృష్టిని చేసినట్లు పొంగిపోతావు! ఔదార్యంగా రంగులు పులుముతావు కానీ... కానీ... మీ ఆర్టిస్టులకి హృదయం లేదు. నీకు హృదయం లేదు' అంది..."

"అహఁ— ఎందుకనిఁ?" బుగ్గన చేయి ఆన్చి, సగం సీరియస్‌గా, సగం వేళాకోళంగా అంది వసంత.

"నేనూ అదే అడిగాను—'నాకు హృదయం లేదా? ఎందుకని' అని."

"అవును లేదు. నీకు కర్తవ్యం తెలీదు. నీ హృదయమే నీకు తెలీ దసలు. అందుకే నీ కా బాధ, ఆవేదన అంది. నేను ప్రబతిమాలగా నా కర్తవ్యం, ధ్యేయం, ఏమై ఉండాలో నాకు తెలియజెప్పింది. అంది కదా—'మేం బొమ్మలం. మా కెందు కంత జీవకళ—మెరుపు? సజీవంగా భూమ్మీదుండే మనుషులకి లేని కళా, కాంతీ మా కెందుకు? రంగు ఒలికిపోతే మరొకసారి చిత్రించి రంగు వేయగలవు! కానీ... భగవంతుడు చిత్రించిన భూమ్మీద బొమ్మల మొహాలలో రంగుల సంగ తేమిటి? వరద, తుఫాను, కరువు, కాటకం, రోగం అన్నీ నల్లని రంగులు... ఆయన సృష్టించిన 'బీద మనిషి', 'కూలిమనిషి' అన్ని చిత్రాలమీద ఒలికి, ఖరాబు చేసినప్పుడు ఆ చిత్రాన్ని బాగుచేసి, రంగు వేయగల తాహతు, స్తోమత ఉన్న నువ్వు భగవంతుడనే చిత్రకారునికి సహాయకుడి, ఆయన వద్ద శిష్యరికం చేసి 'మానవసేవ' అన్న కళలో సిద్ధహస్తురాలివి కావాలన్న తృష్ణ నీలో ఉండాలి... అప్పుడే నువ్వు ఆర్టిస్టువనిపించుకుంటావు. 'మానవత్వం' కనా మించిన ఆర్టు లేదు' అంది. అప్పుడు నన్ను నేను తెలుసుకున్నాను. నాలో ఆవేదన ఏమిటో అర్థమయింది. నేను ఒకసారి సైకియాట్రిస్టుని కలుసుకున్నప్పుడు ఆయన, ప్రతి మనిషిలోనూ క్రియేటివ్ అర్జ్ ఉంటుంది. దానిని తృప్తిపరచుకోవాలి. కానీ, ఆ తృప్తి ఎక్కడ, ఎలా లభిస్తుందో ఎవరికి వారే తెలుసుకోవాలి. ఏ డాక్టరూ చెప్పలేడు' అన్నారు. నాకు నా తృష్ణ తీరే దెలాగో ఆ బొమ్మ చెప్పింది. చేసి చూశాను—నిజం."

"ఏం చేశావు, మాలతీ..."

"మానవసేవ! మొన్న గాలి వాన వచ్చింది చూడు. ఆ దృశ్యం చూసి, ఏదో ఇన్‌స్పిరేషన్ వచ్చింది. చిత్రించాలని ఆర్ట్ రూములోకి వెళ్ళాను. కళ్ళ ముందు నేను చూసిన ఆ దృశ్యం... పాతికేళ్ళ యువతిపై గోడ కూలి గాయాలై రక్తం కారుతూ పడి ఉన్న దృశ్యం... ఆమె పక్కగా ఏడాది పిల్లాడు ఆమెపై పడి పాలు తాగుతున్న దృశ్యం— అది గీయాలని పెన్సిలు తీస్తుంటే, ఈ పాడయిన బొమ్మ నన్ను నిలదీసింది— నీతి చెప్పింది— అంతే. పెన్సిలు వదిలేసి, నా కర్తవ్యం ఏమిటో అది చేశాను."

"ఏం చేశావూ?"

"రక్తదానం! గోడ కూలి గాయపడిన కూలి యువతి బతికింది, వసంతా. నువ్వు నన్నే మన్నావో గుర్తుందా... నీ సామ్మేం పోయిందీ... సీసాలోంచి రంగు తీసి పూసి జెనరాసిటీ బాగానే చూపించావు అన్నావు! కాదు— రక్తాన్ని ఒక బాటిలునిండా ఇచ్చాను, వసంతా... అదిగో, చూడు... ఆ కూలి మనిషి మొహంలో ఇప్పుడు రంగు...కళ... అంతే కాదు... జీవం... ఇప్పటి కొచ్చింది. కొత్త గుడిసె కట్టుకుంటున్న ఆ కూలి దాని బుగ్గల్లో ఆ రంగు... అది... అది... నేను ఇచ్చినదే... ఇప్పుడు చెప్పు, వసంతా... నా చిత్రంలో జీవకళ ఉందో లేదో!" మాలతి సంతోషంగా కిటికీ దగ్గర నిలబడి వేలితో చూపిస్తున్న దృశ్యం చూడటానికి నడిచింది వసంత.

*